

# పిచ్చికుక్క - ఎ.ఎమ్. అయోధ్యారెడ్డి



చుట్ట పీలుస్తూ గుప్పుగుప్పున పొగ వదుల్తున్న రామిరెడ్డి పటేల్ ఒక్కసారి ముందుకు వంగి కాంత్రించి వాకిట్లో ఉమ్మేశాడు.

ఆ కదలికకు అతను కూర్చున్న పడక్కుర్చీ కిర్రున శబ్దం చేస్తూ మూల్గింది. ఆయనకు ఎడం పక్కన మూలగా కప్పు నంటేలా ఉన్న వడ్లరాశి మీది ఊరపిచ్చుకలు బెదిరి బుర్రున లేచిపోయాయి.

దూరం నుంచి చూసేవాళ్ళకు కుర్చీలో నల్లటి ఇనుప విగ్రహంలా కనబడుతున్నాడు రామిరెడ్డి. ఒంటిమీద ధోవతి తప్ప మరే ఆచ్ఛాదనా లేదు. ముందుకు పొడుచుకు వచ్చిన పెద్ద పొట్ట ధోవతి బిగింపు దగ్గర ఎగిసిపడుతూంది. తెల్లబడ్డా ఒక్క వెంట్రుక కూడా రాలిపోకుండా ఉన్న తల నల్లటి స్తంభంమీద తెల్లటి ఫ్లోరసెంటు బల్బులా ఉంది.

పులి గాండ్రించినట్టుగా గొంతు సవరించుకొన్నాడు రామిరెడ్డి - "ఇంతకూ నువ్వనేదేందిరా లచ్చిగా? గీ నెల మిత్తి పైసలు కట్టనంటవ్ గంతనే గద...?"

వాకిట్లో వందిరిగుంజ కానుకొని అతి వినయంగా నిలబడ్డ లచ్చయ్య - రామిరెడ్డి పటేల్ వంక దీనంగా చూశాడు - "అవు పటేలూ... ఎల్లయి-"

"గదే... ఎందుకనట?"

"ఏం జెప్పాలె బాంచెను? కట్టాలన్నీ ఒక్కసారే ఈగల తీర్గ మునురుకున్నయ్. ఏదో పొగల శిక్కినట్టున్నది కాల్మొక్త. దమ్ముదియ్యొస్తలేదు-"

"గీ కట్టాల కేమొచ్చెగని.. అసలు సంగతి జెప్పరాదుర...?"

"మీకు ఎర్కలేందేమున్నది పటేలా ? వారం దినాల కింద బంగార మసొంటి పాలిచ్చే బర్రె మా కర్మం జాలక జొన్నశేను మేసి నామొచ్చి సచ్చిపోయే. శేతి కందిన కొడుకు పొయినట్టాయె నా పని. గా బర్రె పోయిన్నాడు మంచ మెక్కింది మా ఆడది గిప్పట్కీ లేస్తలేదు. గదేం రోగమో దానికి మందులు, ఇంజీషన్లు అనుకుంట వైద్గుడు నా కూలిపైసల్ని దీస్కనే పోతండు. ఇంకో దిక్కు మా పోరడు కాలేజిల ఏందో ఫీజు గట్టాల్నట. పైసలు పంపియ్యి మంటండు. మీరు చెప్తె నమ్మరుగని పటేలా. మూడు దినాలాయె మా గుడిసెల పొయ్యిల పిల్లి లేసి."

"ఇంగ జాలు ఆపురా నీ అరికథలు." వినుగూ, కోపమూ మేళవించి అన్నాడు రామిరెడ్డి. ఆరిపోయిన చుట్టను వాకిట్లో ఓ మూలకి విసిరి కొట్టాడు. "బాకి గట్టురా అంటే ముండమోపి కతలు జెప్త వేందిరా? నీ బర్రె సచ్చిపొతె నేనేం జెయ్యాల? నీకు కష్టాలొస్తయి గని మాకు రావురా బేవకూఫ్? నువ్వు బాకీ దీస్కొని ఎన్నేండ్లయ్యిందిరా? శిగ్గు శరమున్నదిర నీకు? ఏదో మిత్తి పైసలు గడ్తన్నవు గదాని గిన్ని దినాలు అసలు సంగతే ఎత్తకుపోతి. గిప్పుడు గా మిత్తి సూతం బందు జేస్తివి?"

"కడ్త బాంచెను... కట్టకుంట పోతనా?"

"పోవు. పైన లియ్యవు. అరేయ్ లచ్చిగా మంచి మాటతోని జెప్తన్న. గీ వఖరాలు నా దగ్గర

## న్యాయదర్శనం

### 'స్టాంపు వెండరు తొలగింపు తప్పే'

కేరళకు చెందిన పూనలూరు హెడ్ పోస్టుమాస్టరు ఉష అనే అమ్మాయిని ఎక్స్ట్రా డిపార్టుమెంటలు స్టాంపు వెండరుగా అపాయింటు చేశాడు. తరువాత ఆమె కిచ్చిన అపాయింటుమెంటు ఆర్డరు సరి అయిన ఫారంలో లేదని-పోస్టు మాస్టరు జనరలు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా కూడా లేదని-అక్కడ పని చేసే వారికి బంధువని చెప్పి తీసివేయమని పోస్టలు సూపరింటెండెంటు పోస్టు మాస్టరుకు ఉత్తర్వు జారీ చేశాడు.

దాని మీద ఆమె హైకోర్టుకు వెళ్ళింది. ఈ లోగా పోస్టు మాస్టరు ఆమెను ఉద్యోగం నుండి సూపరింటెండెంటు ఆదేశాల మేరకు తీసివేశాడు. లోగడ వేసిన రిట్ పిటీషనులో తగు మార్పులు చేసి తనను తీసి వేయడం సరిగాదని ఆమె వాదన.

ఉషను తొలగించటం తప్పని ఆమెను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని సింగిల్ జడ్జి ఆదేశించాడు. దాని మీద బెంచికి అప్పీలుకు పోయింది డిపార్టుమెంటు.

పోస్టలు సర్వీసు రెగ్యులేషను క్రింద ఎవరినయినా పని సరిగా చేయక పోతే మూడు సంవత్సరాలలోపుగా తీసివేయవచ్చు. లేదా పాలనా సౌలభ్యం కోసమయినా తీసివేయవచ్చు.

ఆమె పని సరిగా లేదన్న కారణంగా ఆమెను తీసివేయలేదు. ఆమె బంధువులు ఎవరూ ఆ పోస్టాఫీసులో లేరని కూడా తేలిపోయింది. పోతే అపాయింటుమెంటు ఆర్డరు ఇచ్చిన తరువాత ఏదయినా కొత్త పరిస్థితులు ఏర్పడి, ఆ కారణంగా తీసివేయటం అనివార్యమయితే తీసి వేయవచ్చని అది పాలనా సౌలభ్యం కారణం కిందకు వస్తుందని అలాంటిది ఏమీ ఇక్కడ జరగలేదని-పోతే ఆమెకు ఇచ్చిన ఆర్డరు సరి అయిన "ఫారం" లో లేకపోవటం అనేది కొత్త విషయమేమీ కాదని అది పాలనా సౌలభ్యం కారణం క్రిందకు రాదని తీర్పు చెప్తూ, ఆమెను తీసివేయడం తప్పని చెప్పిన సింగిలు జడ్జి ఇచ్చిన తీర్పును ఖాయపరచింది కేరళ హైకోర్టు బెంచి.

ఎమ్.ఎస్. శర్మ

నడువయి. మర్యాదకు బాకి మొత్తం గక్కు. లేదంటవ్, మిత్తి పైసలు కట్టు. గీ రెండిట్ల ఏదన్న ఒక్కటి జెయ్యి."

"పైసలు గిప్పుడు నా దగ్గరెల్లయి కాల్మొక్త ! ఇంక కొన్ని దినా లాగాలె. నా పెండ్లాం పానం బాగలేక కూలికి సూతం సక్కంగ పోతలేను పటేలా

"అవున్రా ను వ్వెందుకు పోతవ్?" పెద్ద గొంతుతో అరిచాడు రామిరెడ్డి. "దొరలెక్క ఇంట్ల కూసుంటవ్ నువ్వు. ఇగ నీ కొడకేమొ గీతల గీతల అంగీలు, పొడుగు లాగులు ఏసుకుంట పట్నంల కాలేజీల సదూకుంటడు. ఈడనేమొ యాడి బాకీ లాడనే నీల్గుతుంటయి. గా బాకీల కోసురం నేను ఎన్రోని తీర్గ మిమ్ముల్ని బతిమాలుకుంట."

పటేల్ కోపానికి బెదిరిపోతూ పందిరి గుంజకు మరింతగా ఆనుకొని నిలబడ్డాడు లచ్చయ్య. ఏదో చెప్పాలని ప్రయత్నించి తలెత్తబోయాడు. ఎదురుగా పటేల్ చూపులు చురుక్కున కాలి చప్పున తలొంచుకొని నేలకేసి చూస్తుండిపోయాడు.

"ఏందిరా... గట్ల బెల్లంగొట్టిన రాయి తీర్గ నేలదిక్కు జూస్తవ్? ఈడ బొండిగెదాక బాకీలు బెట్టుకొని కొడుకును పట్నంల సదివిచ్చుడేందిర గాడ్దికొడుక? సదివి వాడేం కలకటేరైతడా? అమిరికా బోతడా?"

"ఏదో బాంచెను... ఒక్కడే పోరడు." నసిగాడు లచ్చయ్య.

"ఒక్క పోరడైతే పట్నంల సదివియ్యాల్నని కానూనున్నాదిర ముండకొడుక?"

"పోరడు సదువుల జెరంత ఉషారున్నడు పటేలా ! పంతుల్లే వాణ్ని పట్నంల సదిపియ్యిమని జెప్పితే ఎట్లనో కట్టపడి పంపిన-"

"గట్లనా? మరి నువు నా దగ్గెర బాకీ దీస్కొని ఎన్నేండ్లయితందిరా? నీ పోరడు బుట్టిన యాడాదే గాదుర నువ్ పైసలు దీస్కున్నది...?"

"అవును బాంచెను-"

"అంటే ఎన్నేండ్లయిందిరా...?"

"పదారేండ్ల కొచ్చింది పటేలా."

"థూ... నీ బత్కుల... ! శిగ్గు లేదుర నీకు? పదారేండ్ల సంది మిత్తి పైసలు నా మొకాన గొట్టుకుంట పబ్బం గడుపుకో వడ్తివి. గిప్పు డీగ గా మిత్తిపైసలు సూత లెవ్వంటున్నవ్." ఉగ్రుడై కుర్చీలోంచి లేచి నిలబడ్డాడు రామిరెడ్డి.

భయంతో గజగజా వణికిపోయాడు లచ్చయ్య. రెండడుగులు వెనక్కి వేసి నిలబడ్డాడు.

"గింత పోరనప్పుడే నీ కొడుకును నా దగ్గర జీతముంచురా అంటే ఇనక ఇస్కూలుకు పంపితివి. పోనీ నువ్వన్న వుండురా అంటే కాదని పట్నంల కూలికి బోవడ్తివి. మరి ఇంతకు గిప్పుడేమంటవ్ర?"

జవాబు చెప్పడానికి బెదిరాడు లచ్చయ్య. మౌనంగా ఉంటే పటేల్‌కు మరింత కోపమొస్తుందని కొద్దిసేపటికి గొంతు పెగల్చుకున్నాడు-

"ఇస్త పటేలా... ! రేపటి సంది మళ్ళ దినాం కూలికి పోత. పట్నంల ఏ సేటునన్న బతిమాలి రకం దెచ్చి నీ మిత్తి కడ్త."

"ఖబడ్దార్ ! గిప్పుడే చెప్తన్న సరింగ ఇను. నాలుగు దినాలల్ల మిత్తి పైసలు కడ్తివా సరే. లేకుంటే వొచ్చి నీ గుడిసె ఎక్కడి కక్కడ పీకిస్త. సామాన్లు వాగుల పారేయిస్త. దిక్కులేకుంట జేస్త. పో ఇగ నా కండ్ల ముందటినుంచి."

పటేల్ గద్దింపు లాఠీలా తగలడంతో అదిరిపడి కంగారుగా బయటకు నడిచాడు లచ్చయ్య. ఆ కంగారులో అప్పుడే గుమ్మం దాటి లోపలకు వస్తున్న వెంకటాద్రిని దాదాపు ఢీకొట్టాడు.

వెంకట్రాది ఆ ఊళ్ళో మోతుబరి రైతు. ఆస్తిపాస్తులు, పరపతి విషయంలో రామిరెడ్డి పటేల్ తరువాత స్థానాన్ని ఆక్రమిస్తాడు.

లచ్చయ్య తన నట్లా ఢీకొట్టడంతో వెంకటాద్రి కోపం తారస్థాయికి చేరుకుంది. చాచిపెట్టి ఒక్క టిచ్చుకున్నాడు లచ్చయ్య చెంపమీద.

మూడు రోజులుగా పిడికెడు మెతుకులకు నోచుకోని లచ్చయ్య ఆ దెబ్బకు గింగిరాలు తిరుగుతూ అల్లంత దూరాన నేలమీద ఇసుకమూటలా పడిపోయాడు.

"కండ్లు నెత్తిమీది కొచ్చినాయిరా కొడుక ! బొక్క లిరుగ్గొడుత ఏందనుకున్నవో" చేతల అనంతరం మాటల్లో గర్జించి లోపలకు పోయాడు వెంకటాద్రి

చెంప తడుముకుంటూ కళ్ళలో నీళ్ళు తిరుగుతుండగా లేవడానికి విశ్వప్రయత్నం చేశాడు లచ్చయ్య.

** ** **

అతి కష్టంగా లేచి నిలబడి నిలదొక్కుకోవడానికి చాలాసేపు పట్టింది లచ్చయ్యకి.


రామిరెడ్డి పటేల్ ఇంటి పక్క సందుగుండానే బక్కెద్దులాగా కాళ్ళీడిస్తూ నడవసాగాడు లచ్చయ్య.

అతని ఒంట్లో ఏమాత్రం సత్తువలేదు. నరికిన చెట్టుకొమ్మలా ఎప్పుడు నేల కొరుగుతాడో అతనికే తెలియకుండా ఉంది. కళ్ళముందు బాకీ భూతంలా కనబడసాగింది. ఆ బాకీ ఎప్పటికి తీరుతుందో అర్థంకాలే దతనికి.

'గా బాకీ జేసి పదారేండ్లయితంది ! తను గిప్పట్కి మిత్తి సూతం సరింగ గట్టుతలేడు. ఇంక బాకి మొత్తం ఎట్ల తీర్తది? తను సచ్చినంక గీ బాకి తన కొడుకు నెత్తిమీన వడ్తదేమో ! వాడన్న తీరుస్తడా...? లేకుంటె వాడు సూతం మిత్తీలు గట్టుకుంట వాని కొడుకు మీది కెత్తుతడా?

'తాత నుంచి తండ్రికి, తండ్రి నుంచి కొడుక్కు, కొడుకు నుంచి మనువడికి... యమపాశం తీర్గ నుట్టుకపోతన్న గీ బాకి గొలును పురాత తెగిపోయే దెప్పుడు...?'

ఎవరివో బిగ్గరగా నవ్వులు వినిపించడంతో



## ఆశావాదం

గుండె చుట్టూ అల్లుకున్న జ్ఞాపకాలను
ఉండకట్టి పారెయ్యాలని అనుకోను నేను
కళ్ళల్లో సుళ్ళు తిరిగి రాలే ముత్యాల బిందువులను
సుఖ దుఃఖాలకు ఆనవాళ్ళుగా దాచుకుంటాను

మనసు పొదలో ఎద గదిలో జ్ఞాపకాల దొంతర్లను
పదిలపరచుకుంటాను ప్రాణంగా చూసుకుంటాను
జ్ఞాపకాలలో త్రికాలాలను దర్శించాలని
ప్రయత్నించే ఆశావాదిని నేను

జ్ఞాపకాల మానంతో జీవితాన్ని
దిద్దుకోవాలని కాంక్షించే ఆశాజీవిని నేను
జ్ఞాపకం దేము డిచ్చిన వరం!
జ్ఞాపకం ప్రగతికి స్థావరం!

- శారదా అశోకవర్ధన్

## గాలి

రౌతు స్వారీ చేసేది గుర్రమ్మీద కాదు
గాలి మీద;
గాలి మేత మేయదు, నీళ్ళు త్రాగదు
అసలేమీ అడగదు.
గాలి గుర్రంకన్నా వేగంగా గమిస్తుంది
ఎప్పుడూ ఆగనే ఆగదు
గాలి ఒక్కొక్కప్పుడు
సకిలిస్తుంది గుర్రంలా.

డా. గంటి శ్రీరామమూర్తి
[హిందీమూలం: శ్రీకాంతవర్మ]

హఠాత్తుగా నిలబడిపోయి తలెత్తి చూశాడు లచ్చయ్య్య

కుంటెద్దులా నడుస్తూ అప్పటికి ఎకరానికి పైగా విస్తీర్ణం కల్గిన పటేల్ ఇల్లు నగం కూడా దాటలేదు అతను.

పైన కిటికీ కనబడింది. ఆ కిటికీ అవతలి గదిలోంచే మాటలూ, నవ్వులూ వినిపిస్తున్నాయి. ఆ మాట లెవరివో గుర్తించగల్గాడు లచ్చయ్య్య.

"గిలా సెత్తి తాగెటందుకు ఎనుక ముందాడ్తవేంది ఎంకటాద్రీ! గిదేం నాటు సరుకనుకున్నవా? లే. నిన్ననే పట్నం నుంచి దెప్పిచ్చిన. ఎత్తు ఎత్తు. ఎత్తి గిలాస జల్దిన ఖాళి జెయ్యి" - అది రామిరెడ్డి గొంతు.

"తాగెటందుకు గాదన్నా ఎనుక ముందాడేది. పొద్దటిపూట గదా, కడుపుల ఏం పడకపోయెనని. గంతనే..." - అది వెంకటాద్రి స్వరం.

"ఓష్... గంతేనా..." పటేల్ నువ్వు - "నువు తాగుతుండు. తినెటందుకు ఏమన్న దెప్పిస్త."

లచ్చయ్య్య అట్లాగే కిటికీ కింద నిలబడి వినసాగాడు.

"గది సరెగని రెడ్డన్నా... నాకు ఒక్క సంగతి సమజైతలేదు-"

"గదేంది ఎంకటాద్రీ?"

"గదే... గా లచ్చిగానికి బాకెందు కిస్తివంట? పదారేండ్ల సంది తీర్సకనే పాయె. ఇంకముందు తీరుస్తడన్న నమ్మిక సూతం నాకు లేదు. అయినా వాని దగ్గిర నా బొందనా ఏమున్న దంట దీరుస్తుడు?"

ఈ మాటకు బిగ్గరగా నవ్వాడు రామిరెడ్డి.

"ఎంకటాద్రీ ! నువ్ గిన్నేండ్ల సంది నాతోని కల్సి వుంటన్నవ్. దోస్తాని జేస్తన్నవ్. గీ దీన్ల అసలు మర్మం దెల్సుకోకుంటె ఎట్లనోయ్? నువు మోతుబరి వెట్లయినవోయ్?" అన్నాడు.

"అగో, గట్లంట వేందన్నా ! నే నెంత మోతుబరినైనా నీ ముందట ఎంతటోన్ని చెప్పు? నీ కొచ్చినన్ని ఇగురాలు నా కెక్కడొస్తయి?"

వెంకటాద్రి మాటకు గర్వంగా చూస్తూ ఎడం చేత్తో మీసం మెలివేశాడు రామిరెడ్డి పటేల్. "అసలు సంగతి జెప్పుత ఇను ఎంకటాద్రీ ! లచ్చిగాడు పదారేండ్ల కింద నా దగ్గిర రెండు వేలు దీస్కున్నడు. గా రెండు వేలు ఒక్కపారి కట్టెటందుకు వాని దగ్గెర ఎల్లయని నా కెరుకే. ఎప్పటికప్పుడు మిత్తి కడ్తనే వున్నడు. ఓ చేత్తోని మిత్తి దీస్కుంటనే ఇంకో చేత్తోని నేను అసలును నాలుగు వేలు జేసిన. నాలుగు వేలకు గిన్నేండ్ల సంది నాకెంత మిత్తి ముట్టిందో లెక్క జెయ్యి. నీకే దెలుస్తది" అని చెప్పాడు గీతోపదేశం చేసినట్టు.

"మరి అసలు మాట? గదెప్పట్కి వసూలు జెయ్యవా...?" అడిగాడు వెంకటాద్రి.

"ఎందుకు జెయ్యి? ఎప్పటికన్న జేస్త-"

"ఏం జేస్తవో ! గీ లచ్చిగాడంటే ఎర్రిముండకొడుకు. కాని వాని కొడుకు పట్నంల సదూతండు. వాడు అసలే లేదు పొమ్మంటే?"

"అంటాడు? అంటే బొక్క లిరుగ్గొడుత. సూద్దాం. గంతదా కొచ్చినా మనకు నట్టంలేదు. మిత్తి పేరు జెప్పి గిప్పట్కె లచ్చిగాని దగ్గిర పదివేలన్నా వసూలు జేసిన."

కిటికీ కింద రాయిలా నిలబడిపోయిన లచ్చయ్య్య మరింక వినలేకపోయాడు. అతని ఒంట్లో రక్తం సలసలా మరిగిపోసాగింది. ఆవేశంతో నిలువెల్లా వణికిపోయాడు.

ఒక్క ఉదుటున ఇంట్లోకురికి ఆ ఇద్దరు నరరూపరాక్షసుల్ని గొడ్డలిపెట్టి నరికేద్దామనిపించింది. కానీ ఏమీ చెయ్యలేకపోయాడు.

మంట తగ్గించిన పాలపొంగులా దిగిపోయిందతని ఆవేశం. భారంగా కదిలి ముందుకు అడుగులేశాడు.

** ** **

కుండపోతగా కురుస్తోంది వర్షం.

గుడిసె ముంగిట్లో చిరుగుల దుప్పట్లో ముడుచుకు కూర్చున్నాడు లచ్చయ్య్య.

లోపల కుక్కిమంచంలో చచ్చిందో, బతికిందో తెలియని విధంగా పడుంది లచ్చయ్య్య పెళ్ళాం.

మన్నూ మిన్నూ ఏకం చేస్తూ కురుస్తున్న వర్షంలోకి చూస్తూ దీర్ఘాలోచనలో మునిగాడు లచ్చయ్య్య. అత నట్లా ఎంతసేపు కూర్చుండిపోయాడో తెలియదు.

బయట పిల్లలు గగ్గోలుగా అరుస్తుంటే ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాడు. వర్షం ఎంత తీవ్రంగా వచ్చిందో అంత తొందరగానే వెలిసింది. చినుకులు కూడా రాలటంలేదు.

లేచి వీధిలోకి వచ్చాడు లచ్చయ్య్య. వీధిలో నీళ్ళు పాయలు పాయలుగా పారుతున్నాయి.

ఇంతలో ఒక సందుమలుపు తిరిగి కొంతమంది పిల్లలు గోలగా అరుస్తూ పరిగెట్టుకుంటూ రావటం కనిపించింది.

తన ముందునుంచే వెళుతున్నారు వాళ్ళు. తన్ను దాటి పోతుండగా ఓ కుర్రాణ్ణి ఆపి అడిగాడు లచ్చయ్య్య.

"ఏందిరా పోరగాండ్లు? తిన్న దరుగుతలేదుర? ఎందుకు గట్ల పిచ్చోళ్ళ తీర్గ వొర్లకుంట ఉరుకుతండ్రు?"

"కుక్కనే పెద్దయ్య్య ! ఊర్లె పిచ్చికుక్క తిర్గుతంది. దాన్ని సంపెటందుకు పోతన్నం" అన్నా డా కుర్రాడు జవాబుగా.

"ఊర్లె పిచ్చికుక్క వుంటె ఏందట? ఒక్కదాన్ని సంపెటంధుకు గింతమంది ఉరుకాల్నా?" అన్నాడు లచ్చయ్య్య.

"పిచ్చికుక్క ఊర్లె ఒక్కటుంటే సాలదా ఏందే? గా కుక్కను జల్దిన సంపాలె. లేకుంటె అది మంచి కుక్కలను కరుస్తది. వాటికి సూతం పిచ్చిలేస్తది. ఇంక గా కుక్కలన్ని మనుముల్ని ఎంటబడి కల్సి సంపుతయి." ఈమాత్రం తెలియదా అన్నట్టు వివరించి తుర్రున పారిపోయా డా కుర్రాడు.

ఎక్కడో ఆకాశంలో మెరుపు మెరిసింది. మరో క్షణంలో పెద్దగా ఉరిమింది.

లచ్చయ్య్యకు ఏదో స్ఫురించి తలెత్తి చూసేసరికి కుర్రాడు మలుపు తిరిగి కనిపించకుండా పోయాడు.

'పిచ్చికుక్క ! అవును. గా కుక్క ఒక్కటున్నప్పుడే సంపాలె. దాన్నట్లనే ఇడిసిపెడ్తే అది పోయి ఇంకిన్ని కుక్కల్ని కరుస్తది. గప్పుడు వాటికి సూతం పిచ్చి లేస్తది.

ఎంకటాద్రి... మరో ఎంకటరెడ్డి... ఇంకో ఎంగల్రావు... ఇంకా ఊర్లున్న మోతుబరులు - గీ వీళ్ళందర్నీ రామిరెడ్డి పటేల్ కరిస్తే? ఒక్కొక్కరు... ఒక్కొక్క రామిరెడ్డి అయితరు.

గప్పు డింక ఊరినిండ... లచ్చయ్య్యలే మిగుల్తరు-

ఏవో తెరలు తొలిగినట్లయింది లచ్చయ్య్య మనసులో.

*